# గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి)**
జిల్లాలో గృహ అవసరాలతో పాటు విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్. పీ.జీ. సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, చమురు కంపెనీల సేల్స్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ప్రతిరోజూ బుకింగ్, సరఫరా వివరాలపై నివేదిక సమర్పించాలని డీలర్లను ఆదేశించారు.






# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- తెలియని అప్లికేషన్లలకు అన్ని అనుమతులను ఇవ్వరాదు
- సైబర్ నేరాలకు ఆతిథ్యమవుతున్న థర్డ్ పార్టీ అప్లికేషన్లు
- డాటా చోరీ, బ్లాక్మెయిలింగ్, మొబైల్ హ్యాకింగ్, సోషల్ మీడియా హాకింగ్ కు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు
- సైబర్ నేరాలకు వెంటనే 1930కు సంప్రదించాలి
- ఈవారం జిల్లాలో 14 ఫిర్యాదులు నమోదు
- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాల నిర్వాహణ
- ఏఐ వీడియో మెసేజెస్, సోషల్ మీడియా ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బిజినెస్ ఫ్రాడ్, ఫేక్ కాల్స్, బ్లాక్మెయిలింగ్, డిజిటల్ అరెస్ట్ లాంటి నూతన సైబర్ నేరాలు
- ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో "ఖాకీ కిడ్స్" ద్వారా అవగాహన కార్యక్రమాలు


12




# ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి వార్షిక పరీక్షలు

**జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు**
**పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు**
**పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు మూసివేత**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**


12




# గ్రామీణ నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి) :** మారుమూల గ్రామాల నుంచి వెలువడుతున్న సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి వాటిని పారిశ్రామిక స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన సుమారు 40 మందికి పైగా యువ ఆవిష్కర్తలు, విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులు, ఆలోచనలను ప్రదర్శించారు.ముఖ్యంగా వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు, పర్యావరణ హిత ఇంధన వనరులు, ఆరోగ్య రంగానికి సంబంధించిన వినూత్న నమూనాలు కార్యక్రమానికి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి కేవలం మెట్రో నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్న ప్రతిభను వెలికితీయడం అవసరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నూతన ఆవిష్కరణలను వెలికితీసి వాటిని వ్యాపార మార్గాలుగా మలచడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించేందుకు ఆదిలాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి వచ్చిన నిపుణుల బృందం ఆవిష్కర్తలతో ప్రత్యక్షంగా చర్చించి వారి ఆలోచనలను మరింత మెరుగుపరుచుకునే విధంగా మార్గనిర్దేశం చేసింది.

# వయోధికులకు వెంటనే వంట గ్యాస్ సిలెండర్లు ఇవ్వాలి



మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి): తీవ్ర ఎండలు కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో రాష్ట్రంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడటంతో సాధారణ ప్రజలతో పాటు ముఖ్యంగా వయోవృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డెమొక్రటిక్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోట రంగయ్య తెలిపారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలు, శారీరక బలహీనతల కారణంగా గ్యాస్ సిలిండర్ కోసం గంటల తరబడి వేచి ఉండటం లేదా పలుమార్లు గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లడం వారికి చాలా కష్టసాధ్యంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో గ్యాస్ సరఫరా సంస్థలు, సంబంధిత అధికారులు వయోవృద్ధులను ప్రత్యేకంగా గుర్తించి వారికి గ్యాస్ సిలిండర్లను ప్రాధాన్యత ఆధారంగా వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు ఇంటివద్దనే త్వరితగతిన గ్యాస్ సరఫరా జరిగేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అత్యవసరమని తెలిపారు. వృద్ధుల ఆరోగ్యం, భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం మరియు గ్యాస్ ఏజెన్సీలు తక్షణ చర్యలు తీసుకొని గ్యాస్ కొరత సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండల కేంద్రంలోని ఇండెన్ ఈశ్వర గ్యాస్ ఏజెన్సీ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

మంచిర్యాల, 14,మార్చి ( ప్రజా జ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు తెలంగాణ షేర్ అనభేరి ప్రభాకర్ రావు దేశ్‌ముఖ్ 78వ వర్ధంతి సందర్భంగా శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదికతో పాటు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య పాల్గొని ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, అనభేరి ప్రభాకర్ రావు రైతులకు ప్రాణదాతగా, నేతన్నలకు బతుకుబాట చూపిన మహానీయుడిగా, పేద ప్రజలకు దేవుడిలా నిలిచిన నాయకుడిగా కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన వీర కిశోరుడైన ప్రభాకర్ రావు మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. అనభేరి ప్రభాకర్ రావు దేశ్‌ముఖ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని, అలాగే ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "తెలంగాణ సాయుధ పోరాట వీరుడు అనభేరి ప్రభాకర్ రావు అమరావీరుడు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు.



# కళాశాల క్రీడా మైదానం, పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం

**ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 9వ రోజు కార్యక్రమం**

మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శనివారం 9వ రోజు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల క్రీడా మైదానం మరియు పరిసర ప్రాంతాల్లో పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు. అలాగే మైదానం చుట్టుపక్కల పడేసిన పేపర్లు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను సేకరించి తొలగించారు. వర్షపు నీరు నిలిచిన ప్రదేశాల్లో దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది. ఈ చర్యల ద్వారా కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనుష ఆధ్వర్యంలో నిర్వహించారు. కామర్స్ విభాగాధిపతి టి. కవిత రాణి, వ్యాయామ అధ్యాపకురాలు అరుంధ, ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందుతుందని వారు తెలిపారు.





# నేడు ఉగాది కవి సమ్మేళనానికి ఆహ్వానం

మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి): స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమం నేడు ఆదివారం (మార్చి 15) ఉదయం 10 గంటలకు మంచిర్యాల పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్, ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలోని కవులు, కవయిత్రులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే కార్యక్రమానికి హాజరయ్యే వారు సమయపాలన పాటించాలని జిల్లా సాహితీ సంరక్షణ సమితి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు.

# రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం

మంచిర్యాల, 14, మార్చి : మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపల్ పట్టణంలోని కాజీపూర్ ప్రాంతంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న రంజాన్ తోఫాలను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మున్సిపల్ చైర్మన్ పెద్దింటి పద్మ పాల్గొని 3వ, 9వ వార్డు ప్రజలకు రంజాన్ తోఫా ను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు ల కౌన్సిలర్లు సుద్దపల్లి సునీత, అంబటి శంకర్ పాల్గొని ముస్లిం కుటుంబాలకు తోఫాలను పంపిణీ చేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు పెద్దింటి శ్రీనివాస్, సుశీల్ కుమార్, ఎస్కే సలీం, మాజీ వార్డు మెంబర్ వహీద్, ఇక్బాల్, నరహరి సుదర్శన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్‌లో నేడు ట్రేడ్స్‌మెన్ సమావేశం

మంచిర్యాల, మార్చి 14: శ్రీరాంపూర్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న ట్రేడ్స్‌మెన్ సభ్యుల సమావేశాన్ని విజయవంతం చేయడానికి శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సింగరేణి కాలరీస్ కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఎస్ఆర్‌పీ ఓపెన్‌కాస్ట్, ఆర్కే7తో పాటు వివిధ విభాగాల్లో యూనియన్ నాయకులు కార్మికులతో చర్చలు జరిపి ఆదివారం జరిగే సమావేశానికి విస్తృతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు జెట్టి శంకర్రావు (సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్), పేరం రమేష్ (సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, ఈ అండ్ ఎం ఇంచార్జ్ సింగరేణి), జీవన్ జోయల్, ఒరం జగన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు జరిగే ట్రేడ్స్‌మెన్ సమావేశానికి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి





జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య

**మంచిర్యాల, 14,మార్చి (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్‌లో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను శనివారం ఆయన పరిశీలించారు. శుభ్రత పనులు, చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత వంటి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. అలాగే చెత్త సేకరణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల క్లియరెన్స్, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో నస్పూర్, తీగల్‌పహాడ్ ప్రాంతాల్లోని జిగ్స్ ఉన్నత పాఠశాల, ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో సౌకర్యాల కల్పన, పరీక్షల పర్యవేక్షకులు, స్క్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, జిరాక్స్ కేంద్రాల మూసివేత, వైద్య శిబిరం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

**మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో శనివారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, గర్మిళ్ల ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇతర పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కొన్ని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు, ఎస్ఎస్‌సి ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు వంటి సౌకర్యాలు కల్పించారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందే అనగా ఉదయం 8 గంటల



వరకే విద్యార్థులు, వారి తల్లి లేదా తండ్రితో కలిసి తాము రాసే పరీక్ష కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్లను పరిశీలించిన అనంతరం పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసినట్లు కేంద్రాధికారులు తెలిపారు. పరీక్షల సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, కాపీయింగ్ వంటి అక్రమాలకు అవకాశం లేకుండా ప్రత్యేక బృందాలు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో నస్పూర్, తీగల్‌పహాడ్ ప్రాంతాల్లోని జిగ్స్ ఉన్నత పాఠశాల, ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలలో సౌకర్యాల కల్పన, పరీక్షల పర్యవేక్షకులు, స్క్వాడ్, ఇన్విజిలేటర్ల నియామకం, జిరాక్స్ కేంద్రాల మూసివేత, వైద్య శిబిరం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.



## అమరుడు అనభేరి ప్రభాకర్ రావుకు ఘన నివాళులు

**మంచిర్యాల, మార్చి 14 (ప్రజా జ్యోతి):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ముద్దుబిడ్డ అమరుడు అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి సందర్భంగా శనివారం మంచిర్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ ప్రజలు, ఉద్యమ కార్యకర్తలు పాల్గొని అమరుడి త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా ఎల్లాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కాల్వల సుధాకర్ రావు మాట్లాడుతూ, విద్యావంతుడైన భూస్వామ్య కుటుంబంలో జన్మించిన అనభేరి ప్రభాకర్ రావు నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా విప్లవ పోరాట మార్గాన్ని ఎంచుకొని కరీంనగర్ జిల్లాలో వీరోచితంగా పోరాటం చేశారని తెలిపారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపుతూ, సాహిత్య దినోత్సవం నిర్వహించి రైతాంగ పోరాటాలకు నాంది పలికారన్నారు. ఆయన పోరాటం నిజాం సర్కార్‌కు కొరకరాని కొయ్యగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర రఘుపతిరావు, పుప్పాల హనుమంతరావు, వీర్ల కిషన్ రావు, జాజాల ప్రభాకర్ రావు, రాచకొండ శివతేజరావు, కొండు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


## పశువుల ఆరోగ్య రక్షణకు టీకాల కార్యక్రమం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :** బెండార గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న బెండార గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బెండార ఉప్ప సర్పంచ్ మొహర్లే రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.అలాగే గ్రామస్తులు రాక్రే అన్నారావు, మొహర్లే కథానాథ్, సెండె రవి, బెండరే సంతోష్ తదితరులు హాజరయ్యారు.

## ఒక్క కాన్పులో నాలుగు పిల్లలకు జన్మనిచ్చిన మేక

**జైపూర్ , మార్చి 14: ప్రజా జ్యోతి :** జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామానికి చెందిన యధానవేణి మల్లేష్‌కు చెందిన మేక ఒక్కే కాన్పులో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. వీటిలో రెండు ఆడ మేకపిల్లలు, రెండు మగ మేకపిల్లలు ఉన్నాయి. ఒకేసారి నాలుగు పిల్లలు



పుట్టడం అరుదైన విషయమని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రస్తుతం మేకతో పాటు నాలుగు పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉన్నట్లు యజమాని మల్లేష్ తెలిపారు. ఈ విషయం తెలిసి గ్రామస్తులు ఆసక్తిగా వచ్చి మేక పిల్లలను చూసి వెళ్తున్నారు.

# శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నాలుగో వార్షికోత్సవం

**మంచిర్యాల, మార్చి 14 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని 11వ డివిజన్‌లో గల శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగో వార్షికోత్సవాన్ని శనివారం భక్తి పూర్వకంగా, కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నియోజకవర్గంపై ఉండాలని కోరుకున్నారు. ఆలయంలో నాలుగో వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమాన్ని కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో గాయత్రి, శివరామకృష్ణ, రమ్య, విక్రంరావు, సునీత తదితరులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి అశోక్, విజయబాబురావు, చిత్తారి తిరుపతి, ప్రమోద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆకుల రాజన్న, జక్కని రవి, చిరంజీవి, శ్రీపతి బాబురావు, కొమురయ్య, సంతోష్, రామ్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణంలో జోరుగా అభివృద్ధి పనులు

- 75 కోట్లతో నాలుగు లైన్ల రోడ్డు వెడల్పు, సుందరీకరణ పనులకు శ్రీకారం
- గర్మిళ్ల ఫ్లైఓవర్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు విస్తరణ
- ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంపై ఆశలు
- మధ్యలో డివైడర్లపై పూల మొక్కలతో సుందరీకరణ

**మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. మంచిర్యాల నుంచి గోదావరిఖని వైపు వెళ్లే రహదారి మధ్యలో గల రైల్వే స్టేషన్ కి వెళ్లే గర్మిళ్ల ఫ్లైఓవర్ సమీపం నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు దాదాపు 75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నాలుగు లైన్ల రోడ్డు వెడల్పు, సుందరీకరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. బుల్డోజర్ తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయాల ముందు భాగాలను కొంతమేరకు తొలగించారు. ప్రస్తుతం రెండు లైన్లుగా ఉన్న రహదారిని మధ్య భాగం నుంచి కుడివైపు 30 అడుగులు, ఎడమవైపు 30 అడుగులు విస్తరించేలా పనులు చేపడుతున్నారు. ఫ్లైఓవర్ నుంచి రైల్వే స్టేషన్ దిశగా వెళ్లే ఈ మార్గం మంచిర్యాల పట్టణంలోని అత్యంత రద్దీగా ఉండే ప్రధాన వాణిజ్య కేంద్రంగా గుర్తింపు పొందింది. ఈ రహదారి వెంట హోల్సేల్ దుకాణాలు, కిరాణా షాపులు, పళ్ల దుకాణాలు, టైలరింగ్ షాపులు, పాల దుకాణాలు, హోటళ్లు తదితర వ్యాపార సంస్థలు వరుసగా ఉండటంతో ఎప్పుడూ జనసంచారం మరియు వాహన రాకపోకలతో కిటకిటలాడుతూ ఉంటుంది. ప్రజలు తమ అవసరాల కోసం వచ్చి వాహనాలను షాపుల ముందు పార్క్ చేయడం వల్ల తరచుగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా పండుగల సీజన్ లేదా మార్కెట్ రోజుల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. ఈ నేపథ్యంలో రహదారి వెడల్పు పనులు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనున్నదని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణతో రెండు వైపులా ఉన్న వ్యాపారస్తులకు కొంత స్థలం తగ్గే అవకాశం ఉన్నప్పటికీ పట్టణ అభివృద్ధి దృష్ట్యా తాము పూర్తి సహకారం అందిస్తున్నామని వ్యాపారులు తెలిపారు. ప్రజలకు సౌకర్యం కలిగించే పనులకు మద్దతు ఇస్తామని వారు పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తయిన అనంతరం రహదారి మధ్య భాగంలో డివైడర్లు ఏర్పాటు చేసి వాటిపై పలు రకాల



పూల మొక్కలు, ఆకర్షణీయమైన అలంకార మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రహదారి మరింత అందంగా మారడంతో పాటు పట్టణానికి సుందర రూపం చేకూరనుందని అధికారులు భావిస్తున్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఎన్నికైన తర్వాత పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని స్థానికులు చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా రహదారి విస్తరణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తయిన తరువాత పట్టణ ప్రజలతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులకు కూడా రాకపోకలు మరింత సులభం కానున్నాయి. ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు పట్టణానికి మరింత అందం చేకూరనుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మంచిర్యాల అభివృద్ధి కోసం చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.





# ప్రతి డివిజన్‌లో పరిశుభ్రతపారిశుద్ధ్యం ఉండాలి

( ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, మార్చి 14 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా శనివారం కార్పొరేషన్ పరిధి నగరంలోని 37, 55, 14 డివిజన్లలో నిర్వహించిన "మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత" ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ప్రజల ఆరోగ్య రక్షణకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ప్రజలు కూడా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దండపల్లిలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**దండపల్లి, మార్చి 14(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంతో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం అత్యంత ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. శనివారం జరిగిన పరీక్షకు మండలంలోని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులందరూ హాజరు కావడం విశేషం.పీఎం శ్రీ జెడ్పీఎస్ఎస్ దండేపల్లి కేంద్రంలో కేటాయించిన 154 మంది విద్యార్థులకు గాను 154 మంది హాజరయ్యారు.టీఎస్ఎంఎస్ లింగాపూర్ కేటాయించిన 199 మంది విద్యార్థులు అందరూ పరీక్షకు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా ఏ ఒక్క విద్యార్థి కూడా గైర్హాజరు కాకపోవడంతో అధికారులు హర్షం వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసేలా ఉపాధ్యాయులు, పర్యవేక్షకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.



# మహంకాళీ జాతర గోడప్రతుల ఆవిష్కరణ



**మంచిర్యాలప్రతినిధి మార్చి13(ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళీ దేవస్థానంలో నిర్వహించే మహంకాళీ జాతర మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావును మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈజాతరను చైత్ర పౌర్ణమి సందర్భంగా అమ్మవారి జన్మదినం వేడుకలుగా ఏప్రిల్ 2 మరియు 3 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మహంకాళీ దేవస్థానం ప్రాంతీయ భక్తుల విశ్వాసానికి నిలయంగా నిలుస్తూ,ప్రతి సంవత్సరం జరిగే జాతరకు వేలాదిమంది భక్తులు హాజరవుతుంటారు. జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహి ంచడంతో పాటు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈవేడుకల్లో పాల్గొనేందుకు సమీప గ్రామాలే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో రావాలని నిర్వాహకులు కోరారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేతుల మీదుగా జాతర గోడపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, జాతర నిర్వహణకు కమిటీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. భక్తుల సహకారంతో ఈ జాతరను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జాతర ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. జాతర రోజుల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో బింగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 13, మార్చి (ప్రజా జ్యోతి):** విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్‌లో, నస్పూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భోజనశాల, వంటశాల, అత్యవసర సామాగ్రి నిల్వలు, విద్యార్థుల హాజరు పట్టిక, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, విద్యార్థులువిద్యార్థినులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడలు తదితర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఈ సంవత్సరం 3 శాతం పెరిగిందని, దీన్ని మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమం అమలుపై గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్లు, చైర్‌పర్సన్‌లు, డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు శిక్షణ అందించినట్లు తెలిపారు. జూన్ 12 వరకు 99 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో కార్యాచరణ అమలు జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. సామాజిక సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డుల్లో 34 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 63, 163జి రహదారి విస్తరణలో భాగంగా దేవులవాడ, మందమర్రి, తిమ్మాపూర్, కోటపల్లి ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అధికారులు, ఉపాధ్యాయులు, 14వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛత కార్యక్రమం

**మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల,పెద్దపల్లి, జోన్‌లకు చెందిన పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, సిబ్బంది స్వయంగా శ్రమదానం చేస్తూ స్టేషన్ లోపల మరియు బయట ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. స్టేషన్ ఆవరణలో అస్తవ్యస్తంగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. అలాగే స్టేషన్‌లో ఉన్న రికార్డులను క్రమపద్ధతిలో సర్దుతూ దుమ్ము, ధూళి లేకుండా శుభ్రపరిచారు. విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే పోలీస్ సిబ్బంది సామాజిక బాధ్యతగా భావించి ఈ స్వచ్ఛత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు మరియు ప్రజలకు ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమస్యలతో స్టేషన్‌కు వచ్చే ప్రజలు పరిశుభ్రమైన వాతావరణాన్ని చూసి మానసిక ప్రశాంతత పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం పని ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ప్రజల్లో పోలీసుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జన్నారంలో ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**జన్నారం,మార్చి 14(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ ఎన్ విజయ్ కుమార్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. మొదటిరోజు పరీక్షల్లో మండలం మొత్తంలో ఒక్క విద్యార్థి మాత్రమే గైరాజరయ్యారని తెలిపారు

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 14, మార్చి (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో ఉన్న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డీసీపీ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, ఏసీపీ ప్రకాష్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత ఏమీ లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తామని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు అవసరానికి సరిపడా ఉన్నాయని, సిలిండర్ల బుకింగ్, నిల్వలపై అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారన్నారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో సిలిండర్లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని సూచించారు.

# అన్నదమ్ముల్లా ఉన్న గ్రామాలల్లో పగలు పెంచుతున్న రాజకీయాలు

**జైపూర్ మార్చి 14 ప్రజా జ్యోతి:** జైపూర్: గ్రామాల్లో ఒకప్పుడు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవించే ప్రజల మధ్య ఇప్పుడు విభేదాలు పెరుగుతున్నాయి. రాజకీయ నాయకుల ప్రవర్తన, వారి స్వార్థ రాజకీయాల కారణంగా గ్రామాల్లో ఐక్యత దెబ్బతింటోందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంతకాలం ఒక కుటుంబంలా కలిసి ఉండే వారు ఇప్పుడు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు పగలు పెంచుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.కొంతమంది లీడర్లు తమ ప్రభావాన్ని పెంచుకోవడానికి గ్రామస్తుల మధ్య చిన్న చిన్న విషయాలను పెద్ద గొడవలుగా మార్చుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒకరిపై ఒకరికి అనుమానాలు కలిగిస్తూ తమకు అనుకూలంగా వర్గాలను ఏర్పరచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గ్రామాల్లో ప్రజలు కలిసిమెలిసి ఉంటే తమ ప్రభావం తగ్గిపోతుందని భావించి, కొంతమంది నాయకులు కావాలనే విభేదాలకు కారణమవుతున్నారని గ్రామ పెద్దలు అంటున్నారు.ఒకరితో ఒకరు సఖ్యతగా ఉండే వారిని విడదీసి,వర్గ రాజకీయాలను ప్రోత్సహించడం వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలకు కూడా భంగం కలుగుతోందని అభిప్రాయపడుతున్నారు.అయితే గ్రామస్థులలో కొంతమంది మాత్రం ఆ నాయకులను అంధంగా నమ్ముతూ వారి వెంట నడుస్తున్నారు.లీడర్ చెప్పిందే నిజం అన్న భావనతో ఒకరిపై



ఒకరు అనుమానాలు పెంచుకుని సంబంధాలను దూరం చేసుకుంటున్నారని పలువురు చెబుతున్నారు.కానీ ప్రజలు నమ్మినంతగా గ్రామ అభివృద్ధి కోసం పనులు మాత్రం చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య విభేదాలు రేకెత్తించడం వల్ల గ్రామాల్లో ఉన్న ఐక్యత క్రమంగా దెబ్బతింటోందని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలంతా కలిసిమెలిసి ఉండాల్సిన అవసరం ఉందని రాజకీయాలకు అతీతంగా గ్రామ శాంతి సామరస్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు.పగలు విభేదాలు పక్కనబెట్టి మళ్లీ అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తేనే గ్రామాల నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అవసరం

**ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో ముమ్మరంగా శుభ్రత చర్యలు**

**ప్రజా పాలనప్రగతి ప్రణాళికతో పట్టణాల్లో శుభ్రతకు ప్రాధాన్యం**

**పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు ముందుకు రావాలి**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ ఎం. ఆకాష్, వైస్ చైర్పర్సన్ ఎండీ అహ్మద్, 10వ వార్డు కౌన్సిలర్ కె. భాగ్యలక్ష్మి, 6వ వార్డు కౌన్సిలర్ చిలువేరు వెంకన్న మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా వార్డు అంతటా దోమల నివారణ మందును స్ప్రే చేయించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ను చల్లించారు. అనంతరం మహిళలకు తడి చెత్త, పొడి చెత్తతో పాటు హానికర వ్యర్థాలను వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంట్లో హోమ్ కంపోస్టింగ్



విధానాన్ని అమలు చేస్తే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. అంతకుముందు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సర్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామయ్య, వార్డ్ ఆఫీసర్ భాస్కర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం,మార్చి14(ప్రజాజ్యోతి) :** ముస్లింల పవిత్ర మాసం ప్రారంభమైన సందర్భంగా పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలోని మహమ్మదీయా మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మొదటగా ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైన మాసమని, ఈ మాసంలో చేసే ప్రార్థనలు, దానధర్మాలు, అందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సమృద్ధిని కలిగిస్తాయని తెలిపారు.మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫసి ఉల్లా,సయ్యద్ ఇసాక్, మోసిన్ ఖాన్,మౌలానా,షాకీర్,మత పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం

**నస్పూర్ మార్చి14(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎంఎం గార్డెన్లో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు తండ్రి కొక్కిరాల రఘుపతి రావు ట్రస్ట్ సేవ కార్యక్రమాల్లో భాగంగా రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సమాజానికి చెందిన దాదాపు 500 మందికి ఒక్కొక్కరికి 5 వేల రూపాయల విలువ గల సరకులు అందజేశారు.రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ కుటుంబాలకు అవసరమైన తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన పండుగ అని పునరుద్ఘాటించారు.పరస్పర సహకారం, దానధర్మాలు మరియు సోదరభావం రంజాన్ పండుగ ప్రత్యేకతలని ఆయన అన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన సాయశక్తుల మేరకు ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు.ఆయన ఆరోగ్య పరిస్థితి కొంత అస్వస్థంగా ఉన్న సమయంలో తన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటుగా ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థించారని గుర్తు చేసుకున్నారు.ప్రజల ఆశీస్సులు,ప్రార్థనలు తనకు బలం ఇస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,మేయర్ ధర్ని మధుకర్,పట్టణ అధ్యక్షుడు కార్పొరేటర్ తూముల నరేష్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,మాజీ నస్పూర్ మున్సిపల్ చైర్పర్సన్ సుర్మిల్ల వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగడి రాజేష్,అగల్ డ్యూటీ రాజు పాల్గొన్నారు.

# చిరుత పులిని హతమార్చిన ముగ్గురు వేటగాళ్లు అరెస్ట్.

**జన్నారం,మార్చి14(ప్రజాజ్యోతి):** చిరుత పులిని హతమార్చిన ముగ్గురు వేటగాళ్లను అరెస్టు చేసినట్లు జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం జన్నారం డివిజన్ పరిధిలోని తాళ్లపేట రేంజ్ పరిధిలోని ఉట్ల గ్రామానికి చెందిన మొద్దె వెంకటేష్,మొద్దె శ్రీనివాస్,మరియు పాత మామిడిపెల్లి గ్రామానికి చెందిన వనపర్తి శ్రీకాంత్ లు చిరుత పులిని హతమార్చారని సమాచారం అందడంతో కవ్వాల్ టైగర్ జోన్ ఎఫ్‌డిపిటి శాంతారాం, డిఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్,ఎఫ్డీవో రామ్మోహన్, తాళ్లపేట ఎఫ్ఆర్వో సుష్మా రావు మరియు డాగ్ స్క్వాడ్ అనిల్ లు తాళ్లపేట్ రేంజ్ లోని ఉట్ల గ్రామ శివారు అటవీ ప్రాంతానికి వెళ్లి దర్యాప్తు చేయగా ఆ ముగ్గురు మోటారు వాహనాల క్లచ్ వైరుతో చేసిన ఉచ్చులు వేసి చిరుత పులి హతమార్చాలని చిరుతగోలను తొలగించి మృతదేహాన్ని కాల్చివేసినట్లు దర్యాప్తులో తేలినట్లు ఆయన తెలిపారు. చిరుత పులిని వేటాడిన మరియు కాల్చిన ప్రదేశాల నుండి నేరానికి సంబంధించిన సాక్ష్యాలలో సేకరించామని,స్థానిక పశు వైద్యాధికారి కూడ ఉన్నారని తెలిపారు. చిరుత పులిని హతమార్చిన నిందితుల నుండి 13 చిరుత పులి గోర్లను మరియు ఇతర వన్యప్రాణి సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నామని, నిందితులను కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు.



# 15వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్లా భాయ్ సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు

**స్థానికులను సురక్షితంగా ఉంచేదుకే వీధి దీపాల ఏర్పాటు**

**ప్రతి సమస్యపై స్పందిస్తున్న కౌన్సిలర్ అబ్దుల్లా భాయ్**







**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 14 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్ ఈ వార్డులో సొంత నిధులతో రాత్రి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వీధులు చీకటిగా ఉండడం వల్ల ప్రజలకు తలెత్తే సమస్యలను దృష్టిలో ఉంచి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కౌన్సిలర్ తెలిపారు. వీధి దీపాల ఏర్పాటుతో, రాత్రి ప్రజలు సౌకర్యంగా మరియు సురక్షితంగా తిరగవచ్చని స్థానికులు అభిప్రాయపడ్డారు. అంతేకాక, వార్డులోని ఇతర సమస్యలపై కూడా అబ్దుల్లా భాయ్ అత్యంత స్పందనతో వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తూ, వార్డులో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది సహకరించినందుకు కౌన్సిలర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత స్థానికులు కౌన్సిలర్‌ను అభినందిస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో మరింత అభివృద్ధి తీసుకురావడానికి కౌన్సిలర్ తదుపరి ప్రాజెక్టులపై కూడా పటిష్టంగా పనిచేయనున్నారని స్థానికులు పేర్కొన్నారు.

# ఆసిఫాబాద్‌లో రంజాన్ ఇఫ్తార్! అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరు, ఐక్యత & సోదరభావం సందేశం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోజ్ గార్డెన్‌లో శనివారం ఎం.డి. సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ గారు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ అబ్దుల్లా గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో అజ్మీరా శ్యామ్ నాయక్ , రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని, సమాజంలో ఐక్యత మరియు సామరస్యంతో ముందుకు సాగడం అవసరమని ప్రోత్సహించారు. కౌన్సిలర్ అబ్దుల్లా గారు కూడా సమాజంలోని అన్ని వర్గాలు, మతాల మధ్య సౌహార్దాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఇఫ్తార్ విందులో జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హాజరైనవారు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆహారాన్ని పంచుకుంటూ, పరస్పర స్నేహాన్ని, సోదరభావాన్ని ప్రోత్సహించారు.

# సిర్పూర్ (టి) కోనేరు కాలనీ సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం

**ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం**

**ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 108 అంబులెన్స్ ఈఎంటి అజయ్ కుమార్, పైలట్ రాజ్ కుమార్**

**మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల తరలింపు**



**మార్చ్ 14, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని కోనేరు కాలనీ సమీపంలో భారీ రోడ్డు ప్రమాదం ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం హుటా హుటిన 108 అంబులెన్స్ చరవానికి కాల్ చేయడంలో ఘటనస్థలానికి చేరు కున్న108 అంబులెన్స్ ఈఎంటి, ఏ.అజయ్ కుమార్, బి.రాజ్ కుమార్ క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆస్పత్రికి తరలింపు బైక్ యాక్సిడెంట్ ప్రమాదంలో డోర్ పల్లి కి చెందిన రక్షిత్,రవి కు తీవ్ర గాయాలు కాగా రక్షిత్ పరిస్థితి విషమంగా ఉందని 108 అంబులెన్స్ ఈఎంటి, ఏ.అజయ్ కుమార్,ఫైలెట్, బి.రాజ్ కుమాం తెలిపారు.



# ఒంటరి మహిళ ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :** బంబారా గ్రామానికి చెందిన నూతి జ్యోతి అనే ఒంటరి మహిళకు గతంలో 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసింది. అయితే ఆమెకు తెలియకుండా కొంతమంది మధ్యవర్తులు బిల్లులు తీసుకున్నారని సమాచారం వెలుగులోకి వచ్చింది. దీంతో ప్రస్తుతం ఆమెకు నివసించడానికి సరైన ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురునులే నారాయణ శనివారం నాడు నూతి జ్యోతి ఇంటిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆమె పరిస్థితిని తెలుసుకొని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ, ఉపసర్పంచ్ సంతోష్ కనరగం, జీవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దికొండ మహేష్, సెల్వాట్కర్ పెయింట్ తదితరులు పాల్గొన్నారు.

# వీఓ భవన నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్, ఉపసర్పంచ్

**వీఓ భవన నిర్మాణం వేగవంతం చేయాలని సూచనలు**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 14 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం పరిధిలోని కానర్ గాం గ్రామపంచాయతీలో శనివారం వీఓ (విలేజ్ ఆర్గనైజేషన్) భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధికి ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొంటూ, పనులు నిర్లక్ష్యం లేకుండా కొనసాగించాలని తెలిపారు. గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్ని సదుపాయాలతో భవనాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ నగేష్

**నేరడిగొండ 14 మార్చి (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ పార్లిమెంట్ సభ్యులు గోడం నగేష్ నేరడిగోండ మండలంలోని వదుర్ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యదర్శి గాదె శంకర్ అత్తమ్మ కి.శే.కొప్పుల బోజబాయి మరియు నేరడిగోండ మండల కేంద్రానికి చెందిన బిజెపి మండల ఉప అధ్యక్షులు అడెపు రమేష్ తండ్రి అడిపు నారాయణ ఇటివల చనిపోయిన విషయం తెలుసుకొని వారి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించారు. వారితో బిజెపి మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్, జిల్లా కార్యదర్శి గాదె శంకర్, జీవి. రమణ , పివి.రమణ, రాజేందర్ రెడ్డి,అయిటి రమేష్, కొప్పుల గంగిరెడ్డి, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈదులవాడ సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుగుణక్క, అజ్మీర శ్యాం నాయక్**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామ సర్పంచ్ చిలుకూరి కళ్యాణిసతీష్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు వార్డు సభ్యులు మిట్ట పద్మ,సత్యనారాయణ, మానస, శ్రవంతి అలాగే నాయకులు సాయి వంశీ, సతయ్య, రమేష్, రాజేందర్, సురేష్, వెంకటేష్, సంతోష్ తదితరులు కూడా పార్టీలో చేరారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజల పక్షాన చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అండగా బిఆర్ ఎస్ రైతు బంధు విడుదల చేయా లని వినూత్న నిరసన

**అర్ధనగ్న ప్రదర్శనతో రైతుల నుండి సంతకాల సేకరణ**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి):** ఎన్నో ఆశలతో కోరి తెచ్చుకు న్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు లకు అనేక ఇబ్బందులు ఎదు రవుతున్నాయని, ప్రధానంగా రైతు పంటలకు అందాల్సిన రై తుబంధుని ఈ కాంగ్రెస్ ప్రభు త్వం ఎగగొట్టడం రైతుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తుందని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు పిడుగు సామి అన్నారు. శనివారం జై నథ్ మండలంలో రైతులకు అండగా నిలబడుతూ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వినూ త్న కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిర సన వ్యక్తం చేశారు. అర్ధ నగ్న ప్రదర్శనలతో సంతకాల సేకర ణ చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండ గట్టారు. రైతు కుటుంబాలను కలుస్తూ వారు ఎదుర్కొంటు న్న ఇబ్బందులను అడిగి తెలు సుకుని భరోసా కల్పించారు. రైతుల పక్షాన మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో గవర్నర్ కి సంతకాల సేకరణ ద్వారా విజ్ఞప్తి చేయడం జరు గు తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తి నా ప్రతిసారి జోగు రామన్న ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమాలను చేపట్టి రైతు లకు అండగా ఉండడం జరు గుతుందన్నారు.

## 62 లక్షలతో న్యూ వెల్మల్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**సోన్, మార్చ్ 14(ప్రజా జ్యోతి):** సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో రూ.20 లక్షలతో రెండు ఎస్ .హెచ్ .జి (వి వో ) భవనాల నిర్మాణానికి, రూ. 20 లక్షలతో రెండు ఎస్ .హెచ్ .జి (వి వో ) వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో జెడ్పిహెచ్ఎస్ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచకొండ సాగర్, జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, సరికేల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, మాజీ ఎంపీపీ హరీష్, నాగయ్య, తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## అక్షరాస్యత పై అవగాహన

**నేరడిగొండ మార్చి 14( ప్రజాజ్యోతి ):** మండలంలోని బోరిగాం గ్రామంలో శనివారం రోజు నాబార్డ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఐపి పిబి పోస్ట్ ఆఫీస్ పథకాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. (ఐపిపిబి )ఆదిలాబాద్ మేనేజర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, అక్షరాస్యత వల్ల కలిగే ప్రయోజనాలు, తెలియజేస్తు వ్యవసాయం చేసే రైతులకు చదువు చాలా ఉపయోగపడుతుందని అందుకే పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఇప్పుడు ఉన్న సమాజానికి రాబోయే తరాలకు చదువు చాలా అవసరం అని తెలియజేశారు. కనీస విద్య సామర్థ్యాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఇందులో ఐపిపిబి మేనేజర్ రాజేశ్వర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆళ్లకొండ అక్షిత్, గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్, గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రారంభం అయిన పదవ తరగతి పరీక్షలు. తనిఖీ చేసిన ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**ఖానాపూర్ మార్చి 14) ప్రజా జ్యోతి ):** ప్రారంభమైన పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి శనివారం నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల బృందం తనిఖీలు చేశారు నిర్మల్ రూరల్ ఏరియా లోని మేధా మోడల్ స్కూల్, పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, సందర్శించి పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి.ఎన్.ఎస్ సెక్షన్ పక్కగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది సహకరించాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆకాంక్షించారు.ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలత నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ, సమ్మయ్య,ఎస్ఐ లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**నేరడిగొండ, మార్చి 14( ప్రజాజ్యోతి ):** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి ( ఎఫ్ ఎం డి ) నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్బ తండా గ్రామ సర్పంచ్ ఆడే సీతారాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు మరియు వర్షాకాలం సమయంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నందున ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా పశు వులను రక్షించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకా సదుపాయాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పశువులకు టీకాలు వేశారు. ఇందులో పశువైద్య విస్తరణాధికారి వెంకన్న, అసిస్టెంట్ శివ ప్రసాద్, గోపాల మిత్ర కూన సురేష్, రైతులు సంతోష్, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**సోన్‌లో ఉపాధి హామీ పనులను సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం**



**సోన్, మార్చ్ 14(ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రం లో ఉపాధి హామీ కూలీలతో డాకూరి తిరుపతి మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టం వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేసేదిగా ఉంది. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ కూలీలు పని అడిగే హక్కుని కోల్పోతున్నారు. ఈ చట్టం వలన ఇప్పటికే వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ప్రతిరోజు ఉపాధి హామీ కూలీల కండ్ల ఫోటోలు తీయడం ,నాలుగు గంటల తర్వాత గ్రూప్ ఫోటో తీయడం కండ్ల ఫోటోలు తీసే సందర్భంలో అవి సరిగా నమోదు కాకపోవడం దానివల్ల కొందరు పని చేయలేక ఇంటికి తిరిగిపోతున్నారు. ఈ ఫోటోలు తీసేటటువంటి దానిని వెంటనే ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఉపాధి హామీ కార్మికుల పనిని తొలగించడం కోసమే విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి బిజెపి సర్కార్ పేదల ఉపాధిని దెబ్బతిస్తుంది. కేంద్ర ప్రభుత్వం 90% ,రాష్ట్రప్రభుత్వం 10 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంలో చెల్లించవలసి ఉండగా బీజేపీ సర్కార్ తీసుకువచ్చిన విబి జి రాంజీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% చెల్లించాలని కొత్త నిబంధన పెట్టి ఉపాధి పని లేకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది .రాష్ట్ర ప్రభుత్వాలు 40% నిధులు చెల్లించడానికి ముందుకు రాకపోతే వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు దొరకవు.వ్యవసాయ కూలీలు సంఘటితమై ఉపాధి హామీ పనులను కాపాడుకోవాలని విబిజి రాంజీ చట్టం రద్దు అయ్యేంతవరకు పోరాటం చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఉపాధి హామీ పనిని సందర్శించి కూలీలతో మాట్లాడిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట గంగారం నాయకులు పానుగంటి నరేష్, సోన్ మండల కన్వీనర్ బక్కూరి రవీందర్ వ్యవసాయ ఉపాధిహామీ కూలీలు పత్తి రవి, తోర్తి రాజశేఖర్,తోర్తి బక్కన్న షేర్ ,నరసయ్య ,షేర్ మహేష్ తదితర మహిళా కూలీలు కూడా పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీ లో 'అంతఃప్రజ్ఞా వైభవం: విద్యార్థుల ఆవిష్కరణలు.. మాలవత్ పూర్ణ స్ఫూర్తి."



అంతఃప్రజ్ఞా రెండవ రోజు కార్యక్రమాలు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసరలో ఘనంగా నిర్వహించబడ్డాయి. భారతదేశంలోనే అతిపెద్ద గ్రామీణ సాంకేతిక ఉత్సవంగా గుర్తింపు పొందిన ఈ వేడుకలో అనేక విద్యా మరియు సాంకేతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అతి చిన్న వయస్సులో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన యువతి మాలవత్ పూర్ణ ప్రేరణాత్మక అతిథి ఉపన్యాసం ఇచ్చారు. తన జీవిత ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు మరియు విజయానికి దారితీసిన పట్టుదల గురించి ఆమె విద్యార్థులతో పంచుకున్నారు. ఆమె ప్రసంగం విద్యార్థులను తమ లక్ష్యాలను సాధించడానికి ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగాలని ప్రోత్సహించింది. అదేవిధంగా ఉత్సవంలో భాగంగా కార్లు మరియు బైక్‌ల ప్రదర్శన కూడా నిర్వహించబడింది. ఈ ప్రదర్శనలో వివిధ రకాల కార్లు మరియు మోటార్‌సైకిళ్లు ప్రదర్శించబడగా, విద్యార్థులు మరియు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఉత్సవ కార్యక్రమాల భాగంగా విశ్వవిద్యాలయ అధికారులు వివిధ విభాగాలను సందర్శించి ప్రతి శాఖ నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పోలను పరిశీలించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ ఉపకులపతి ఎ. గోవర్ధన్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఈ. మురళి ధర్షన్, ఫ్యాకల్టీ కన్వీనర్ స్వప్నిల్ జంగలే పలు విభాగాలను సందర్శించి విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను పరిశీలించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో నినా ఏఐ ఏజెంటిక్ ఫ్రేమ్‌వర్క్ మరియు పిల్లల కోసం రూపొందించిన ఏఐ ఆధారిత లెర్నింగ్ అసిస్టెంట్ వంటి ప్రాజెక్టులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి బి. వెంకట్ రమణ అతిథులను స్వాగతించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో స్మార్ట్ వాటర్ ఫ్లో అండ్ పైప్‌లైన్ లీకేజ్ డిటెక్షన్ సిస్టమ్, స్మార్ట్ డ్రగ్ డిస్పెన్సర్ వంటి ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమం విభాగాధిపతి బత్తిని ఉపేందర్ రావు మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. పోస్టర్ ప్రెజెంటేషన్ విభాగంలో "క్వాంటం కమ్యూనికేషన్" ప్రాజెక్ట్ విజేతగా నిలిచింది. అలాగే ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో హెలియో ఆక్వా రిఫైనర్ , ఈవీ ఛార్జింగ్ స్టేషన్ వంటి ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రాజెక్టులు విభాగాధిపతి భూక్య భవ్‌సింగ్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడి పునరుత్పాదక శక్తి మరియు స్థిరమైన సాంకేతిక పరిష్కారాలను ప్రతిబింబించాయి.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో జాతీయ అవార్డు పొందిన ఐటిడిఎ అధికారి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినో త్సవం పురస్కరించుకొని స మగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూర్ కార్యాలయంలో మే నేజర్ గా విధులు నిర్వహి స్తు న్న తిమ్మరాజు శ్యామల జాతీ య అవార్డు పొందారు. హైద రాబాద్ లోని వాసవి క్లబ్స్ ఆ డిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సినీ నటుడు పృథ్వీరాజ్, సంస్థ ప్రతినిధి శ్రీ నివాస్ ల చేతుల మీదుగా హిందీ, తెలుగు గాయకురాలి గా అవార్డు పొందారు.





## అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత

**ఇద్దరు పై కేసు నమోదు సీఐ అజయ్ వెల్లడి**

**ఖానాపూర్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి ):** కడెం మండలంలోనిబెల్లల్ నుంచి ఖానాపూర్ అక్రమంగా తరలిస్తున్న గోవులను స్థానిక బజరంగ్ దళ్ సభ్యులు సీఐ అజయ్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో సమాచారం తెలుసుకున్న సిఐ హుటా ఊటిన సిబ్బందితో తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని గోవులను గోశాలకు తరలించి వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు అక్రమంగా అమవులను పశువులను తరలించినట్లయితే చట్టరీత్య చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు

## నర్సరీ ల్లో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెట్టాలి

**ఖానాపూర్,:** ప్రతి ఒక్కరు విధుల్లో బాధ్యతగా పనిచేసే నర్సరీలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటాలని అర్హులైన వారందరికీ పనులు కల్పించాలని జిల్లా గ్రామీణ ఉపాధి హామీ అధికారిని డిఆర్డిఓ విజయలక్ష్మి వెల్లడించారు ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం 16 వ విడత సామజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. ఇందులో ఏప్రిల్ ఒకటి 2024 నుంచి 31మార్చ్ 2025 వరకు అలాగే 2026నుండి 13-3-2026 వరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనుల గురించి వివరించారు. 14 మంది డీఆర్పీ ల ద్వారా ఈ నెల 7 నుండి 13 వ తేది వరకు 25 గ్రామపంచాయతీ ల్లో క్షేత్ర స్థాయిలో గ్రామసభలు నిర్వహించి తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10,కోట్ల 2లక్షల 54,వెల 195 ఉపాధి పనులు జరిగాయని, పంచాయతీరాజ్ ద్వారా రూ. 2,కోట్ల 14లక్షల ,44వెల ,655 పనులు, అటవీ శాఖ ద్వారా రూ.67లక్షల 51,వెల 520 పనులు జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజావేదికలో ఎస్ఆర్పీ మహేష్ తో పాటు డీఆర్పీ లు సామాజిక తనికి వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు. ఈ సందర్బంగా డీఆర్డీవో విజయలక్ష్మి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, బాధ్యతయుతంగా పనిచేయాలని అన్నారు. నర్సరీ ల్లో కరివేపాకు మొక్కలు తప్పనిసరిగా పెంచాలని అలాగే వెదురు, డ్రాగెన్, వేప, వంకాయ, రాగి, మారేడు, ప్రజా ఉపయోగంగా ఉండే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వీవో బిల్డింగ్ ల పనులు వేగవంతం చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లేని చోట తాత్కాలికంగా నియమించుకోవాలని చెప్పారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో టెంట్, తాగునీటి వసతి కలిపించాలని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఆర్డీ సుధాకర్, సోషియల్ ఆడిటర్ డీఈవో లక్ష్మయ్య, ఎస్ఆర్పీ మహేష్, ఖానాపూర్ ఎంపీడీవో రమాకాంత్, కడెం ఎంపీడీఓ సునీత, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, ఏపీవో రమేష్, డీ ఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, టీఏ లు వివిధ గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సరైన సమాచారం అందించకపోవడంతో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొనలేకపోయామని ఆరోపించారు



# జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏమాత్రం లేదు

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి):** జిల్లాలో వంట గ్యాస్ కొరత ఏ మాత్రం లేదని, సోషల్ మీడి యాలో తప్పుడు ప్రచారం చే సే వారిపై కఠిన చర్యలు తప్ప వని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని విమల్ గ్యాస్ ఏజెన్సీనీ ఆయ న ఆకస్మికంగా తనిఖీ చేసి సిలిండర్ల స్టాక్ వివరాలు, ఆన్ లైన్ బుకింగ్, ఇతర అంశాలపై సమీక్షించి నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వ దంతులను నమ్మవద్దని, జిల్లా లో మాత్రం ఎలాంటి కొరత లేదని వెల్లడించారు. ఆన్లైన్లో బుక్ చేసుకున్న వెంటనే విని యోగదారులకు సిలెండర్ ల ను అందజేసేలా చర్యలు చేప డుతున్నామన్నారు. బ్లాక్ మా ర్కెట్ చేస్తే కఠినచర్యలు తీసు కోవడం జరుగుతుందని హె చ్చరించారు. ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకున్న వారికి డోర్ డెలివరీ సదుపాయం ద్వారా అందించాలని స్పష్టమైన ఆదే శాలు జారీ ఏజెన్సీ ప్రతినిధు లకు ఇవ్వడం జరిగిందన్నా



రు. ఎలాంటి కొరత లేకుండా పౌరసరఫరా, రెవెన్యూ పోలీస్ శాఖలతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది ఉన్నా 1800-425-1939 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఎస్ఓ నందిని, తాహసిల్దార్ శ్రీనివాస్, ఎన్ఫోర్స్ మెంట్ డి.టి మహేష్, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంత వాతావర ణంలో ప్రారంభమయ్యాయి. అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చే శారు. విద్యార్థులు పరీక్షలు రా యడానికి ఎలాంటి ఇబ్బందు లు ఎదుర్కోకుండా అధికారు లు అన్ని ఏర్పాట్లు చేశారు. అ త్యంత పారదర్శకంగా, ప్రశాం త వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారుల ను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభ మైన నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని పలు పరీక్షా కేం ద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డులో ఉన్న సరస్వతి శిశు మందిర్, వినా యక్ చౌక్ లోని ప్రభుత్వ ఉన్న త పాఠశాల-2 కేంద్రాలను కలె క్టర్ సందర్శించారు. ఈ సంద ర్భంగా ప్రతి గదిని తిరుగుతూ పరీక్ష జరుగుతున్న తీరును ని శితంగా పరిశీలించారు. వి ద్యార్థులకు ఇబ్బందులు కల గకుండా వెలుతురు, ఫ్యాన్లు, తాగునీరు, బెంచీలు వంటి క నీస మౌలిక వసతులు ఉన్నా యా? లేదా? అని స్వయంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వా హణ ఏర్పాట్లపై అధికారుల తో ఆరా తీస్తూ హాజరు శా తం పై వివరాలు అడిగి తెలు సుకున్నారు. అనంతరం కలె క్టర్ అధికారులతో మాట్లాడు తూ "విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్ష లు రాసేలా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా పరీక్షల నిర్వా హణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకత పా టించాలని స్పష్టం చేశారు. ఇ ప్పటివరకు జరిగిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చే స్తూనే, పరీక్షలు ముగిసే వరకు ఇదే అప్రమత్తత కొనసాగించా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ తహసీల్దార్ శ్రీ నివాస్, ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజి లేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సాంకేతికతలోనే కాదు సాంస్కృతికతలో కూడా ప్రతిభ చాటిన త్రిబుల్ ఐటీ విద్యార్థులు"

**బాసర మార్చ్ 14 (ప్రజా జ్యోతి):** రెండో రోజు అంత ప్రజ్ఞలో భాగంగా త్రినయన ఆధ్వర్యంలో విద్యార్థుల ఆటలు, పాటలు జోరుగా సాగాయి. టెక్ఫెస్ట్ కోసం నిర్వహించిన అనేక క్రీడల్లో విజయేతులైన విద్యార్థులకు ముఖ్యఅతిథి బక్కి వెంకటయ్య బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ బిసి ప్రొఫెసర్ ఎ గోవర్ధన్, ప్రొఫెసర్ ఈ మురళి దర్శన్, ఇతర విభాగాల అధిపతులు అధికారులు, బోధన బోధ నేతర సిబ్బంది, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతుల కు టుంబాలను పరామర్శించిన ఆడెగజేందర్

**సిరికొండ, మార్చి 14, (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదంలో మృతి చెం దిన కుటుంబాలను స్థానిక సర్పంచ్ లక్ష్మీకాంత్ తో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పరామర్శించారు.సిరికొండ మండలంలోని సోన్ పెల్లి గ్రా మానికి చెందిన తులసి దాస్, లక్ష్మణ్ గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెం దడం పట్ల తీవ్ర విచారం వ్య క్తం చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా మృతుల కుటుంబ స భ్యులను ఓదార్చి ధైర్యం చె ప్పారు. ఈ దుర్ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రభు త్వం తరఫున అవసరమైన స హాయం అందేలా చర్యలు తీ సుకుంటామని హామీ ఇచ్చా రు. ఆయన వెంట సిరికొండ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బొడ్డు దత్తాత్రి, స్థా నిక సర్పంచ్ లక్ష్మీకాంత్, ఉప సర్పంచ్ కిషన్, సుంకుడి స ర్పంచ్ గణపతి, ఇచ్చోడ వ్య వసాయ మార్కెట్ కమిటీ ఉ పాధ్యక్షులు చౌహాన్ శేషారా వు, నాయకులు మాధవ్ పటేల్, ఈశ్వర్, సదానందం, కిషన్ పటేల్, కంచం లక్ష్మణ్, సందీప్ తదితరులు ఉన్నారు.



## దోమల నియంత్రణకి ఫాగింగ్ లింగాపూర్ గ్రామ సర్పంచ్

**కడెం, మర్చి 14(ప్రజా జ్యోతి):** మండలంలోని లింగాపూర్ గ్రామంలో దోమల నియంత్ర ణకు ఫాగింగ్ ప్రక్రియను గ్రా మ సర్పంచ్, పంచాయతీ పా లకవర్గం సభ్యులు శ్రీకారం చు ట్టారు. దోమల వల్ల అనేక ఆ రోగ్య సమస్యలు వస్తాయని, అందులో భాగంగా ప్రజలు రో గాల బారిన పడకుండా, దోమ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల లో లింగాపూర్ గ్రామ సర్పం చ్ కుమ్మరి రంజిత్ స్వయంగా దోమల నియంత్రణకు వీధు ల్లో ఫాగింగ్ చేశారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవా లని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉపసర్పంచ్ , వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**లక్ష్మణ చాంద, మార్చి 14 (ప్రజా జ్యోతి):** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో 1.83 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం రోజున శంకుస్థాపనలు చేశారు. 40 లక్షలతో నాలుగు ఎస్ హెచ్ జి వివో భవనాల నిర్మాణం. అలాగే 40 లక్షలతో నాలుగు వర్కింగ్ షెడ్ ల నిర్మాణం. 60 లక్షలతో 5 అంగన్వాడీ భవనాల నిర్మాణం. 10 లక్షలతో కేజీబీవీ స్కూల్ కాంపౌండ్ నిర్మాణం. 30 లక్షలతో ధాన్యం నిలువ గోదాం. 3 లక్షలతో ఎస్సీ సంఘ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు, మాజీ ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ , మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, ఉపసర్పంచ్ వర్ష రవి, ఎంపీడీవో రాథోడ్ రాధ. కేజీబీవీ ఎస్ ఓ నవిత నాయకులు రంజిత్, సురేష్, రవి, పోశెట్టి,తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, జిల్లా మండల అధికారులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బాసర (త్రిబుల్ఐటీ) ఆర్‌జేయుకేటీని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా బాసర లోని త్రిపు ల్ ఐటీ (ఆర్ జే యు కే టి )ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య, కమిషన్ సభ్యురాలు కు ్రం నీలాదేవి లు సందర్శించా రు. అడ్మిషన్స్ పారదర్శకత లేకుండా నిర్వహిస్తున్నారాలే దా, గర్ల్స్ హాస్టల్స్ ఉమెన్స్ కేర్ టేకర్ అవసరం ఉన్నంత వరకు తీసుకున్నారా లేదా అ ని అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు చైర్మన్ కళా శాలను సందర్శించినప్పుడు మాజీ చీఫ్ వార్డెన్ ఐటి మెం టర్ అడుగుల శ్రీధర్ ను విధు ల నుంచి సస్పెండ్ చేశారాఅని అడిగి తెలుసుకున్నారు. ఎం ప్లాయిమెంట్ రిక్రూట్మెంట్ చేసే విధానంలో రిజర్వేషన్ తప్ప కుండా పాటించాలని సూచిం చారు.అనంతరం విద్యార్థుల సమస్యలు, క్యాంపస్‌లో వస తులు, ఎస్సీ,ఎస్టీ విద్యార్థు లకు అందుతున్న సౌకర్యాల ను ఆయన పరిశీలించారు. సమస్యల పరిష్కారం కొరకు విద్యార్థులతో నేరుగా మాట్లా డి వారు ఎదుర్కొంటున్న సమ స్యలను తెలుసుకున్నారు. అ నంతరం అధికారులకు తగిన సూచనలు చేస్తూ,కమిషన్ త రపున నివేదిక సమర్పించడం జరుగుతుంది అని సూచించా రు. అనంతరం చైర్మన్ వెంకట య్య కి యూనివర్సిటీ వైస్ ఛా న్సలర్ గోవర్ధన్ శాలువాతో స న్మానం చేసి యూనివర్సిటీ జ్ఞాపికను సమర్పించి కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ స మావేశంలో చైర్మన్ వెంకట య్య తో పాటు కమిషన్ స భ్యురాలు కు్రం నీలాదేవి, వై స్ ఛాన్సలర్ గోవర్ధన్, యూని వర్సిటీ యజమాన్యం, జిల్లా సాంఘిక సంక్షేమ, గిరిజన సం క్షేమ అధికారులు, ఇతర ప్ర భుత్వ అధికారులు పాల్గొన్నా రు.

## ఆర్జీయూకేటీ బాసరలో ఘనంగా రెండో రోజు 'అంతఃప్రజ్ఞ'



**బాసర మార్చి 14 (ప్రజా జ్యోతి):** భారతదేశంలోనే గ్రామీణ విద్యార్థుల అతిపెద్ద సాంకేతిక ఉత్సవంగా పేరుగాంచిన 'అంతఃప్రజ్ఞ-2026' వేడుకలు బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసారు.

**సమీక్షా సమావేశం - ముఖ్యాంశాలు:**

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మరియు సభ్యురాలు నీలాదేవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాల

విద్యార్థులకు లాప్‌టాప్స్: త్రిపుల్ ఐటీ విద్యార్థుల విద్య, ఇతర సంక్షేమ అవసరాల నిమిత్తం నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.

మౌలిక వసతుల కల్పన: ముఖ్యంగా బాలికల సంక్షేమం మరియు వారి వసతులపై ప్రత్యేకంగా ఆరా తీశారు. క్యాంపస్‌లో మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

విశ్వవిద్యాలయ అభివృద్ధి: ఆర్జీయూకేటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు విద్యార్థుల సంక్షేమ చర్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ తోడ్పాటు: ఈ సంస్థను విద్యా రంగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడానికి ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి, ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, పరిపాలన అధికారి ప్రొఫెసర్ ఇ.. మురళీ దర్శన్, అసోసియేట్ డీన్స్, మరియు జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామ ర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సిరికొండ, మార్చి 14, (ప్రజా జ్యోతి):** ఇటీవల పెళ్లికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కు టుంబాలను సందర్శించి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరా మర్శించారు. శనివారం సిరి కొండ మండలంలోని సొన్ పె ల్లి గ్రామానికి చెందిన బోయి న్వాడ్ తులసిదాస్, బరడే లక్ష్మణ్ లు ఇటీవల నిర్మల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో అక్కడికక్కడే మృతి చెందా గా శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఇరు కుటుంబాలకుపది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. వారి పిల్లల చదువుకి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనం తరం అదే రోడ్డు ప్రమాదంలో గాయాలైన మాల్లేవాడ్ గజా నంద్, బస్వేవాడ్ సుధాకర్, బ స్వేవాడ్ మధుకర్, జగతాక్ రమేశ్వర్ లను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ సర్పంచ్ సూ ర్యకాంత్ కదం, మాజీ ఎంపీ టీసీ సూర్యకాంత్ పటేల్, మం డల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉ న్నారు.







## ప్రజలకు సౌకర్యార్థం గ్రామం లోనే చౌకధరల దుకాణం

**ఇచ్చోడ, మార్చి 14, (ప్రజా జ్యోతి):** ప్రజల సౌకర్యార్థం గ్రామంలోనే రేషన్ షాపు ఏర్పాటు చేయ డం జరిగిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు. ఇచ్చొడ మండలంలోని ఆడే గామ (బి) గ్రామంలో నూత నంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపు ప్రారంభోత్సవానికి ము ఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రా రంభించారు. అనంతరం గ్రా మంలో శబరిమాత ఆలయం వద్ద నూతనంగా వేసిన బోరు ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాద వ్ మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యార్థమే గ్రామంలో చౌకధ రల దుకాణం ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మండల నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వానికి వాకింగ్ చాలా అవసరం

**యువకులు వాకింగ్ ట్రాక్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి రూ. 30 లక్షలు**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**గుడి హత్నూర్, మార్చి 14, (ప్రజా జ్యోతి):** గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామంలో స్థానిక ప్రజ ల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్, సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పాఠ శా లలో గల మైదానంలో వ్యా యమాల కొరకు వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేయడం జరిగింద న్నారు. గ్రామంలో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్లు నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్ల స మస్యలను అసెంబ్లీలో ప్రస్తా విస్తా

**గ్రీన్ ఛానల్ ద్వారానే పంచా యతీ వర్కర్లకు వేతనాలు చె ల్లించాలి**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూ నియన్ సభ్యులు బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను పంచా యతీ నిధుల ద్వారా కాకుం డా గ్రీన్ ఛానల్ ద్వారానే చె ల్లించాలన్న డిమాండ్ ను త మ తరపున అసెంబ్లీలో ప్రస్తా వించాలని వినతిపత్రం అంద జేశారు. దీనికి ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి తప్పకుం డా పంచాయతీ కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి వార్షిక పరీక్షలు

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి): జిల్లా వ్యాప్తంగా పదవ తరగ తి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన నేపథ్యంలో పట్టణంలోని స్థా నిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరిశీలించారు. పరీ క్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నట్లు పరీక్ష కేం ద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరి సర ప్రాంతాలలో ప్రజలు గు మికూడి ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరిక్షా కేంద్రా ల పరిసర ప్రాంతాలలో జిరా క్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంట ర్లు, పరీక్ష పూర్తి అయ్యేంతవ రకు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదే శించారు. జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీ సు బందోబస్తును ఏర్పాటు చే యడం జరిగిందని, పరీక్ష కేం ద్రాల వెలుపలి ప్రాంతంలో పె ట్రోలింగ్ నిర్వహిస్తూ గస్తీ నిర్వ హిస్తూ



ఉండడం జరుగుతుం దని తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలలోనికి ఎలక్ట్రా నిక్ వస్తువులు, వాచ్లు, ఇయ ర్ ఫోన్స్ లాంటి వాటికి అను మతులు లేవని, లోనికి వెళ్లే ముందు సిబ్బంది క్షుణ్ణంగా ప రిశీలించి అనుమతి ఇస్తారని తెలిపారు. పదవ తరగతి వా ర్షిక పరీక్షలు రాస్తున్న ప్రతి ఒ క్కరికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆ దిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.



# థర్డ్ పార్టీ అప్లికేషన్ల పట్ల అప్ర మత్తంగా ఉండాలి

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14, (ప్రజా జ్యోతి): భారతదేశంలో సైబర్ నేరగా ళ్లు రోజు రోజుకు మితిమీరి అమాయకులను మోసం చే స్తున్న సందర్భంలో ప్రజలు పూర్తి అప్రమత్తతో వ్యవహ రించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియ జేశారు. అప్రమత్తతోనే, అవ గాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయగలమని జిల్లా లోని సైబర్ బృందాలచే ప్రతి పోలీస్ స్టేషన్ల వారిగా నూత నంగా ఏర్పాటు చేయబడిన "ఖాకి కిడ్స్" అనే కార్యక్రమం లో ద్వారా పాఠశాల, కళాశాల విద్యార్థులకు అవగాహన కా ర్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జిల్లా పోలీసు ము ఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసగిస్తున్న తీరు ప్రస్తుత సమాజంలో ప్రజలు మోసపోతున్న సందర్భాలపై వివరణను అందించారు. సై బర్ నేరానికి గురైన వెంటనే 1930కు సంప్రదించాలని, లే దా సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో తమ ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హావర్ ము ఖ్యమైనదని, గంటలోపు ఫి ర్యాదు చేసిన వారి నగదు తిరి గి వచ్చే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని తెలిపారు. స మాజంలో ముఖ్యంగా థర్డ్ పా ర్టీ అప్లికేషన్లను వినియోగిస్తూ మొబైల్ ఫోన్లో వాటికి పూర్తిగా అనుమతులను ఇవ్వడం వల్ల మొబైల్ ఫోన్ డాటా అనేది చో రీకి గురవుతుందని, దానివల్ల సామాన్య ప్రజల వ్యక్తిగత స మాచారం సైబర్ నేరగాళ్ల చేతి లోకి వెళ్లి బ్లాక్ మెయిల్ కి పా ల్పడే అవకాశం ఉన్నందున థర్డ్ పార్టీ అప్లికేషన్లు విని యో గాన్ని నిరోధించాలన్నారు. ఎ ట్టి పరిస్థితుల్లోనూ తెలియని వెబ్సైట్లను అప్లికేషన్లను ఇ న్స్టాల్ చేసుకోకుండా ఉండా లని తెలిపారు. ఈ అప్లికేషన్ల లో ముఖ్యంగా లోన్ ఆప్స్, ఏ పీ కె ఫైల్స్ ఉంటాయని తెలి పారు. అదేవిధంగా సోషల్ మీ డియా నందు జాబ్ ఫ్రాడ్, వ ర్క్ ఫ్రం హోం, ఇన్వెస్ట్మెంట్ ఫ్రా డ్, బిజినెస్ ఫ్రాడ్, ఏఐ ఆధారి త వీడియో మెసేజ్ లతో సం దేశాలతో కూడిన ఫ్రాడ్, కస్ట మర్ కేర్ ఫ్రాడ్, డిజిటల్ అరె స్ట్, లాంటివి నూతన సమా జంలో ప్రస్తుతం చలామణిలో ఉన్న నేరాలు వీటిని వల్ల అప్ర మత్తంగా ఉండాలని తెలిపా రు. తక్కువ పెట్టుబడితో ఎ క్కువ డబ్బులు వస్తాయని అత్యాశ చూపి మోసగాళ్లు అమాయకులను, యువత ను, విద్యార్థులను, నిరుద్యో గులను మోసం చేస్తుంటారని తెలిపారు. సమాజంలో అధి కారుల పేరుతో మోసం చేసే ప్రయత్నం, అధికారి పేరుతో డబ్బులు పంపాలనే ప్రయ త్నం సైబర్ నేరగాళ్లు చేస్తుం టారని బాధితులు ఎలాంటి వాటిని నమ్మకుండా నిర్భయం గా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు.

**జిల్లాలో నమోదైన పలు సైబర్ క్రైమ్ వివరాలు**

ఆదిలాబాద్ పట్టణంలోని ఒక బాధితుడి మై ఫినో బ్యాంక్ ఆప్ ద్వారా 5500 థర్డ్ పార్టీ అప్లికేషన్లను వినియోగించడం వల్ల పోగొట్టుకోవడం జరిగిం ది. ఆదిలాబాద్ రూరల్ మం డలంలోని ఒక మహిళకు ఇం స్టాగ్రామ్ లో పార్ట్ టైం జాబ్ అంటూ చిన్న మొత్తాల్లో ఇన్వె స్ట్ చేసి ఎక్కువ డబ్బులు సం పాదించవచ్చని మహిళ వద్ద నుండి 17300 రూపాయలను మోసం చేయడం జరిగింది. నాగ్పూర్ కు చెందిన మహిళ కు ఫోన్ ద్వారా మాయమాట లు చెప్పిన కేటుగాళ్లు మహిళ అకౌంట్ నుండి దాదాపు 70 వే ల రూపాయలను మోసం చే యడం జరిగింది. నేరడిగొండ కు సంబంధించిన వ్యక్తికి ఎస్బిఐ నుండి ఫోన్ చేస్తున్నా మీ ట్రాన్సాక్షన్ లేట్ అయింది, మీ అకౌంట్కు సంబంధించిన వివరాలు తెలియజేయగలరు అంటూ నమ్మించగా బాధితు డు వివరాలు చెప్పడంతో 50 వేల రూపాయలను మోస పోవడం జరిగింది. నేరేడిగొండ మహిళ స్క్రీన్ షేరింగ్ ద్వారా మోసగాళ్ల చేతిలో మోసపో యి దాదాపు లక్ష రూపాయ లు మోసపోవడం జరిగింది.



# రోడ్డు ప్రమాద మృతుల కు టుంబాలను పరామర్శించిన ఆడెగజేందర్

సిరికొండ, మార్చి 14, (ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతి చెం దిన కుటుంబాలను స్థానిక సర్పంచ్ లక్ష్మీకాంత్ తో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పరామర్శించారు.సిరికొండ మండలంలోని సోన్ పెల్లి గ్రా మానికి చెందిన తులసి దాస్, లక్ష్మణ్ గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెం దడం పట్ల తీవ్ర విచారం వ్య క్తం చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా మృతుల కుటుంబ స భ్యులను ఓదార్చి ధైర్యం చె ప్పారు. ఈ దుర్ఘటన ఎంతో బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు ప్రభు త్వం తరఫున అవసరమైన స హాయం అందేలా చర్యలు తీ సుకుంటామని హామీ ఇచ్చా రు. ఆయన వెంట సిరికొండ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బొడ్డు దత్తాత్రి, స్థా నిక సర్పంచ్ లక్ష్మీకాంత్, ఉప సర్పంచ్ కిషన్, సుంకుడి స ర్పంచ్ గణపతి, ఇచ్చోడ వ్య వసాయ మార్కెట్ కమిటీ ఉ పాధ్యక్షులు చౌహాన్ శేషారా వు, నాయకులు మాధవ్ పటేల్, ఈశ్వర్, సదానందం, కిషన్ పటేల్, కంచం లక్ష్మణ్, సందీప్ తదితరులు ఉన్నారు.

# బీడీ కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తులు



లక్ష్మణ్ చందా, మార్చి 14(ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని ప్రజా ప్రెస్ క్లబ్ విలేకర్ సమావేశంలో మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేసే ప్రతి ఒక్క కాలగిరి తమ యొక్క అపాయింట్మెంట్ లేటర్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లు టేకేదార్ కి అందజేసి, వీటిని టేకేదార్ తమ యొక్క హెడ్ ఆఫీస్ లలో అందజేయాలని సూచించారు.

# రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక

**జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్**

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 14 (ప్రజా జ్యోతి): రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని ఎ స్పీ అఖిల్ మహాజన్ సూచిం చారు. ఆదిలాబాద్ లోని ఖి జార మస్జిద్ లో శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ దావత్ లో ఎస్పీ ము ఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఖర్జూ ర పండు తినిపించి ఉపవాస దీక్ష విరమింపచేశారు. అనంతరం మస్జిద్ పరిసరాలను పరిశీలిం చి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రంజాన్ మాసంలో నిరుపేదలకు అం దగా నిలబడడంఅభినం ద నీయమని పేర్కొన్నారు.

